W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



10-4-2026

వరంగల్



## ముగిసిన శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టం స్వామివారి పుష్పయాగం తో ఆలయ స్థానాచార్యులు వరయోగుల వేణు మాధవ స్వామి, ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, ముఖ్య అర్చకులు జగన్నాథం వేణు స్వామి, వరయోగుల అరుణ్ స్వామి, కురుమాచలం హేమంత్ స్వామి, శ్రవణ్ స్వామి ,సారథ్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహాధికారి అద్దంకి నాగేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో తోరణాల పద్మజా శిష్య బృందంచే సంగీత కచేరి స్వామి వారి భక్తి గానామృతాలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు.

04



05

## అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరైయ్యారు.



## ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

ఎయిడ్స్ మహమ్మారి పై అవగాహన తోనే నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల అమలులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించబడింది.

02

# పల్లాకు షాక్

**కేంద్ర పథకం పేరుతో జనగామ ఎమ్మెల్యేకు టోకరా**

**రూ. లక్ష కాజేసిన సైబర్ కేటుగాళ్లు**



మహా వరంగల్ బ్యూరో

03

సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాకుండా పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులను కూడా వదలడం లేదు. తాజాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ మోసగాళ్ల చేతిలో లక్ష రూపాయలు పోగొట్టు కున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శినంటూ పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి, వికసిత్ భారత్" పథకం కింద నియోజకవర్గంలోని అర్హులకు రూ. 10 లక్షల చొప్పున రుణాలు ఇప్పిస్తానని నమ్మబలికారు. ఇందుకు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు కింద ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున మొత్తం లక్ష రూపాయ లను ఫోన్ పే ద్వారా పంపాలని కోరగా, నిజమేనని నమ్మిన ఎమ్మెల్యే ఆ మొత్తాన్ని పంపించారు. అయితే, సదరు వ్యక్తి మళ్ళీ డబ్బులు కావాలని డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాను మోసపోయానని గ్రహించి వెంటనే జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికే ఇలాంటి చేదు అనుభవం ఎదురవ్వడం సంచలనం రేకెత్తించింది.



03

## పార్క్ లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలి

పార్క్‌లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమంలో భాగంగా డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవం తంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.



04

## రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న వరంగల్ సీపీ ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమానికి సంబంధించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను వివరించారు.

# ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

**హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షత చూపకండి.. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**మహా వరంగల్ బ్యూరో:** ఎయిడ్స్ మహమ్మారి పై అవగాహన తోనే నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల అమలులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. కాకతీయ మెడికల్ కళాశాల వద్ద నుండి ఎంజీఎం ఆసుపత్రి కూడలి వరకు నిర్వహించిన రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు, వైద్య అధికారులు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొని, చేతిలో ప్లకార్డులు చేతబూని అవగాహన తోనే ఎయిడ్స్ నివారణ సాధ్యమంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు సందేశం అందించారు. ర్యాలీ అనంతరం ఎంజీఎం కూడలి వద్ద నిర్వహించిన మానవహారం లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిడ్స్ పై సమాజంలో సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎయిడ్స్ పై సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీని వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు.అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్త మార్పిడి, కలుషిత సూదులు సిరంజీల వినియోగం ద్వారా ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను అనుసరించడం, అవసరమైనప్పుడు హెచ్ ఐ వి పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు, చికిత్స, కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, బాధితులు భయపడకుండా వాటిని వినియోగించుకోవాలని సూచించారు.వరంగల్ జిల్లాలో నర్సంపేట, వర్ధన్నపేట, ఎంజీఎం, సీకేఎం ప్రభుత్వ దవాఖాన ల్లో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి కూడా ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తూ, తల్లి నుంచి బిడ్డకు వ్యాధి సంక్రమించకుండా నివారణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే ఏఆర్టీ కేంద్రాల ద్వారా వారికి ఉచిత చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. హెచ్ ఐవి బాధితుల పట్ల వివక్ష చూపకుండా మానవతా దృక్పథంతో సహకరించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైద్య గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా అధికారులు, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్లతో అంగన్వాడీ సేవల్లో పారదర్శకత

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**




**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మొబైల్ ఫోన్స్ పంపిణీ చేశారు. గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, దామెర, ఆత్మకూరు,నడి కూడా మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగం ద్వారా ప్రజలకు పారదర్శకంగా అంగన్వాడి సేవలు అందుతాయని అన్నారు.పరకాల ప్రాజెక్ట్ పరిధిలో 165 మందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశామన్నారు.ఐసిడిఎస్ ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 0-6 సంవత్సరాల పిల్లలకు,6 రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గర్భిణీలు, బాలింతల చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుంది అన్నారు.




# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 14 తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు కందికొండ మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం రంగశాయిపేట మహంకాళి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం కరపత్రాలను, పోస్టర్ లను, డోర్ స్టిక్కర్ల ను హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత అధ్యాపకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ అధ్యక్షులు చిలుకమారి సంజీవ్ జీ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చాటి చెబుతూ, సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు హిందూ సమ్మేళనాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందువుల ఐక్యతే జాతీయ సమైక్యతకు నిదర్శనం అన్నారు. మన భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో శంభునిపేట, రంగశాయిపేట ప్రాంతం కాలనీ ముఖ్యులు, స్థానికులు, ఉత్సవ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక




# అమ్మవారికి వైర్లెస్ మైక్రోఫోన్ సిస్టమ్స్‌లు బహుకరణ

## దాతలకు ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షులు

**మహా వరంగల్ బ్యూరో:** శ్రీ ధనమైసమ్మ దేవాలయం మెట్ల బావి,ఆలయానికి రెండు వైర్లెస్ మైక్రోఫోన్ సిస్టమ్ ను కాసం నమశివాయ పుల్లూరి శ్రీనివాస్ లు గురువారం బహుకరించారు. వరంగల్ వాస్తవ్యులు శ్రీ రాజా ఎలక్ట్రానిక్స్ యజమాని కాసం నమశివాయ, పుల్లూరి శ్రీనివాస్ లు అమ్మవారి ఆశీస్సుల కోసం ఆలయానికి రెండు వైర్లెస్ మైక్రోఫోన్ సిస్టమ్ ను ఆలయ అధ్యక్షులు తోట బాబాన్న కు అందజేశారు. ఈ సందర్భంగా తోట బాబన్న మాట్లాడుతూ కాసం నమశివాయ, పుల్లూరి శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యుల పై శ్రీ ధన మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అలాగే వారు ఉన్నత స్థాయికి ఎదగాలని భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు.

# పార్క్ లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలి

**మహా వరంగల్ బ్యూరో:** పార్క్ లు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగంగా డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నర్చరింగ్ నైబర్‌హుడ్ 2.0 కార్యక్రమం లో భాగం గా ఇంజనీరింగ్, హార్టికల్చర్ విభాగాలకు చెందిన అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బాల్యదశ అభివృద్ధికి, తల్లిదండ్రుల శ్రేయస్సుకు తోడ్పడే సానుకూల అంశాలను (ప్రవర్తనలను) ప్రోత్సహించే దిశగా, సామాజిక ప్రవర్తన మార్పు, భావప్రసార దృక్పథం పై అవగాహన పెంచుకోవడంలో భాగంగా పార్క్ లలో ఆడుకునే పిల్లల రక్షణకు చేపట్టాల్సిన చర్యకు ఉపయోగించే ఆట వస్తువులకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయని వాటిని దేశ వ్యాప్తం గా పలు నగరాల్లో అమలు చేస్తున్నారనీ నగరం లో కూడా వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని తొలి దశలో నగరం లోని బాలసముద్రం చిల్డ్రన్ పార్క్, సుందరయ్య నగర్ పార్క్, కీర్తి నగర్ పార్క్ లలో అమలు చేయడానికి డబ్ల్యూ ఆర్ ఐ వారు డిజైన్ లను అందిస్తారని కార్పొరేషన్ వాటికి నిధులను అందజేసి ఏర్పాటు చేస్తుందని, ఇందుకోసం హార్టికల్టర్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులకు క్షేత్ర స్థాయి లో వీటి ఏర్పాటు పై ప్రత్యక్షం గా శిక్షణ అందిస్తారని ఇందులో భాగం గా వాటి



అమరికలో లోపాలు ఉంటే సూచించి సరి చేస్తారని, పిల్లలు ఆకట్టుకునే విధం గా ఉండే చక్కని డిజైన్ లను సూచించాలని వడ్డేపల్లి బండ్ పై ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో అట్టి డిజైన్ లను మేయర్ స్క్రీన్ పై పరిశీలించారు. ఈ సమావేశం లో సి హెచ్ ఓ రమేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రంగారావు రాగి శ్రీకాంత్ సతీష్ డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు జాహ్నవి ఏలైన్ లతో పాటు ఏ ఈ లు హార్టికల్టర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై ప్రత్యేక కార్యక్రమాలు

**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న వరంగల్ సీపీ ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమానికి సంబంధించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఈ నెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారాంతపు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేసి, సభ్యులతో ప్రమాణం చేయించడం జరుగుతుందని, రెండవ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రజలతో ప్రమాణం చేయించడం అలాగే ప్రమాదాలకు గురయ్యే కూడళ్లను గుర్తించడంతో పాటు తగు చర్యలు తీసుకోబడుతాయని అదేవిధంగా

మూడవ రోజు బాలల రోడ్డు భద్రత దినోత్సవంగా నిర్వహించి, విద్యార్థులకు రోడ్డు దాటే విధానం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించబడుతుందని నాలుగవ రోజు సోషల్ మీడియా ద్వారా అధికారులు, ప్రజలు రోడ్డు భద్రత పై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు. డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పరిశీలించారు. ఐదవ రోజు గోల్డెన్ అవర్ స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి, ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించే విధానాలపై అవగాహన కల్పించబడుతుందని. ఆరవ రోజు జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డేగా నిర్వహించి, ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు జరిమానాలు విధించకుండా కౌన్సిలింగ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించ బడుతాయని పోలీస్ కమిషనర్ అధికారులకు వివరించారు.

ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి,



ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జాన్ నర్సింహులు, ఇన్స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, శ్రీనివాస్, రమేష్ లు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో కార్పొరేటర్ భర్తకు పదేళ్ల జైలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన అత్యాచారం కేసులో 24 వ డివిజన్ కార్పొరేటర్ భర్తకు న్యాయస్థానం పదేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. ఓ యువతిని మోసం చేసి అత్యాచారానికి పాల్పడినట్లు నేరం రుజువు కావడంతో వరంగల్ ఎల్లంబజార్ కు చెందిన ప్రధాన నిందితుడు కార్పొరేటర్ భర్త ఆకుతోట శిరీష్ కు పదేళ్ల జైలు శిక్షతో పాటు యాభై ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ వరంగల్ ఒకటో అదనపు సెషన్స్ న్యాయమూర్తి ప్రేమలత తీర్పు వెలువరించారు. ఇదే వ్యవహారంలో నిందితుడికి సహకరించిన అతని తండ్రి ఆకుతోట సుధాకర్ కు వెయ్యి రూపాయల జరిమానా విధించారు.



# ముగిసిన శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు





**మహా వరంగల్ బ్యూరో:** ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టం స్వామివారి పుష్పయాగం తో ఆలయ స్థానాచార్యులు వరయోగుల వేణు మాధవ స్వామి, ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, ముఖ్య అర్చకులు జగన్నాథం వేణు స్వామి, వరయోగుల అరుణ్ స్వామి, కురుమాచలం హేమంత్ స్వామి, శ్రవణ్ స్వామి ,సారధ్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహాధికారి అద్దంకి నాగేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో తోరణాల పద్మజా శిష్య బృందంచే సంగీత కచేరి స్వామి వారి భక్తి గానామృతాలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు. అనంతరం కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో ముందుండి నడిపించి నా ఆలయ ఈవో నాగేశ్వరరావు, ముదిరాజ్ రథసారదులు చింతాకుల సునీల్, ముదిరాజ్ రథసారదులు ,ఆలయ స్థానాచార్యులు, అర్చక బృందం, చైర్మన్ మరిపెల్లి సంజీవరావు, ధర్మకర్తలు, గోవిందాద్రి సేవాదళ్ బృందం, ఆలయ సిబ్బంది, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారి సిబ్బంది, కరెంటు ఏఈలు, వారి సిబ్బంది ,పారిశుద్ధ కార్మికులు, పుర ప్రముఖులు, ప్రజలు, మహిళా మణులు, దాతలు, యువకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో సేవలు అందించిన ప్రతి ఒక్కరికి స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిష శ్రీనివాస్, గోపి, చందర్, గణేష్, మహేష్, సాగర్, వెంకట్, శ్యామ్, అరుణ్, శివ, శ్రీనివాస్, యాకయ్య ,వేణు, నరహరి ,మధు ,సత్యం, ధనలక్ష్మి, శ్రీదేవి ,వాణి ,అరుణ, సుజాత ,మంజుల, సునీత, సరిత, జ్యోతి, స్వామి, సుమలత, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# బండ్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో రూ 3.14 కోట్లతో చేపట్టనున్న దామెర బండ్ పునరుద్ధరణ పనులను గురువారం అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దామెర బండ్‌ను ఆధునికంగా బ్యూటి ఫికేషన్ చేసి ప్రజలకు ఆకర్షణీయ ప్రదేశంగా తీర్చిదిద్దు తామని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో చెరువును అభివృద్ధి చేస్తామని, అలాగే చెరువు చుట్టూ రింగ్ బండ్ ఏర్పాటు చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక పరకాల పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్, వార్డ్ మెంబర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లాకు షాక్



**మహా వరంగల్ బ్యూరో:** సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాకుండా పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులను కూడా వదలడం లేదు. తాజాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ మోసగాళ్ల చేతిలో లక్ష రూపాయలు పోగొట్టుకున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శినంటూ పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి, వికసిత్ భారత్" పథకం కింద నియోజకవర్గంలోని అర్హులకు రూ. 10 లక్షల చొప్పున రుణాలు ఇప్పిస్తానని నమ్మబలికారు. ఇందుకు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు కింద ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున మొత్తం లక్ష రూపాయలను ఫోన్ పే ద్వారా పంపాలని కోరగా, నిజమేనని నమ్మిన ఎమ్మెల్యే ఆ మొత్తాన్ని పంపించారు. అయితే, సదరు వ్యక్తి మళ్ళీ డబ్బులు కావాలని డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాను మోసపోయానని గ్రహించి వెంటనే జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికే ఇలాంటి చేదు అనుభవం ఎదురవ్వడం సంచలనం రేకెత్తించింది.

# అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ





**మహా వరంగల్ బ్యూరో:** అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరైయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను ఆధునీకరించి, బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నేడు హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని 'మా' గార్డెన్స్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో పాటు కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తి, కాజీపేట, ఐనవోలు మండలాలకు చెందిన 146 మంది అంగన్‌వాడీ టీచర్లకు వారు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు సేవలందిస్తున్న అంగన్‌వాడీల పనితీరును మెరుగుపరిచేందుకు సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ మొబైల్ ఫోన్ల ద్వారా రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, తద్వారా పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నేతలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమం

**మహా వరంగల్ బ్యూరో:** 6 గ్యారంటీలు 420 హామీలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా ప్రజలను, రైతులను, కార్మిక వర్గాలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం బాలసముద్రం లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ముఖ్యంగా అంగన్వాడీలు, ఆశా వర్కర్ల గౌరవ వేతనాలను భారీగా పెంచామని గుర్తు చేశారు. కానీ నేడు తమ హక్కుల కోసం పోరాడుతున్న వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తోందని విమర్శించారు. విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, కరెంట్ పోల్ పై నుంచి పడి మరణించిన గుండ్ల సింగారంకు చెందిన పున్నం చందర్ కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ లో స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, కాజీపేట ను డివిజన్ చేయాలని కోరారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో మక్కజొన్న సాగు జరిగితే, ప్రభుత్వం కేవలం 5 శాతం కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2,400 ఉండగా, కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ప్రైవేటు వ్యక్తులకు రూ.1,400 కే అమ్ముకుంటూ క్వింటాల్కు రూ.1,000 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్, ములుగు, జనగామ జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం వల్ల నీటిని ఎత్తిపోయడం లేదని, ఫలితంగా ఎల్ఎండీ డ్యాం ఎండిపోయి సాగు, తాగు నీటికి కొరత ఏర్పడిందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులను, కార్మికులను ఆదుకోవాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, నాయిమొద్దీన్, కోటేశ్వర్ రావు, పున్నం చందర్, సల్వాజి రవీందర్ రావు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



